అంగన్‌వాడీలకు పోస్టింగ్ ఆర్డర్స్

విశాలాంధ్ర-దేవరపల్లి: గోపాలపురంలో నల్లజర్ల దేవరపల్లి మండలాలకు చెందిన అంగన్వాడి కార్యకర్తలకు, సహాయకులకు గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆయన క్యాంపు కార్యాలయంలో పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చారు. అంగన్వాడి కార్యకర్తలు సహాయకులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని తెలిపారు. అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా తులాభారం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి బాలదుర్గం ఆలయంలో తులాభార కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది కొవ్వూరు మండలం పెనకలమెట్ట గ్రామానికి చెందిన తెలగం రెడ్డి చంద్రశేఖర్ దుర్గాదేవి దంపతుల కుమార్తె చాందిని నాగ భవ్యకు పట్టిక బెల్లంతో తులాభారం నిర్వహించారు అంతకుముందు బాల దుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కోశాధికారి కామిశెట్టి దుర్గారావు కామిశెట్టి మంగ గారపాటి అప్పారావు పైడికొండల వెంకటేశ్వరరావు పిన్నమనే ప్రసాద్ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

పీఎస్ ఔట్‌పోస్ట్ ప్రారంభం

విశాలాంధ్ర-రౌతులపూడి: మండల ప్రజలు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న పోలీస్ స్టేషన్ ఆదివారం మండల కేంద్రమైన రౌతులపూడిలో ఏలూరు డీఐజీ జీవీజీ అశోక్ కుమార్, కాకినాడ జిల్లా పోలీస్ అధికారి ఎస్ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కాకినాడ ఎంపీ వంగా గీతా విశ్వనాథ్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణ చంద్ర ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. మార్కెట్ సెంటర్ వద్ద ఉన్న గ్రామ పంచాయతీ భవనంలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. దీనికి పోలీస్‌స్టేషన్‌గా అన్ని వసతులు సమకూర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అడిషనల్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ జి ప్రేమ కాజల్, కె కిషోర్ బాబు, రౌతులపూడి ఎస్ఐ ఎండి అబ్దుల్ నబి, జెడ్‌పిటిసి సభ్యులు గొల్ల లక్ష్మణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ జిగిరెడ్డి రమణమ్మ, రౌతులపూడి సర్పంచ్ కటారి అర్జమ్మ, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు పాల్గొన్నారు.

లంకల గన్నవరంలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-పిగన్నవరం: పి గన్నవరం మండలంలోని లంకల గన్నవరం గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద అంబాజీపేటకు చెందిన ఉషా డయాబెటిక్ అండ్ జనరల్ కేర్ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ పసలపూడి రామకృష్ణ ప్రారంభించారు. వైద్య నిపుణులు డివి సత్యం, వాసంశెట్టి రేణుక ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. స్థానిక నాయకులు గనిశెట్టి శ్రీను, గనిశెట్టి ఈశ్వర్, లంకె చిరంజీవి, వేమన గంగాధర్, కామాడి రామ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్‌ల్లో గణనీయ వృద్ధి

విశాలాంధ్ర-జగ్గంపేట: నడు, నడిపించు, ఆరోగ్యమే మహా భాగ్యమనే నినాదంతో వాకర్స్ క్లబ్‌లు నాటికి, నేటికీ ఎంతగానో వృద్ధి చెందిందని మాజీ వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు డాక్టర్ పియస్ శర్మ అన్నారు. జగ్గంపేట యుటిఎఫ్ టీచర్స్ హోమ్‌లో వాకర్స్ డిస్ట్రిక్ 103 గవర్నర్ మాచవరపు భాస్కరరావు అధ్యక్షతన క్యాబినెట్ సమావేశం జరిగింది. తొలిత వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు సుంకర అల్వార్ దాస్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. వాకర్స్ హెల్త్ క్లబ్ జగ్గంపేట అధ్యక్షుడు తోలేటి సూర్య నారాయణ, మాజీ ఇంటర్నేషనల్ అధ్యక్షులు కోడూరి రంగారావు, వైస్ ప్రెసిడెంటు డిడి నాయుడు, సెక్రటరీ కె ద్వారకా నాథ్, కోశాధికారి యం రాంజీ, రీజనల్ కౌన్సిలర్ సూరపు రెడ్డి తాతారావు, ఎలక్ట్ గవర్నర్ సిహెచ్ శివాజీ, మాజీ గవర్నర్లు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మణిపూర్ దోషులను ఉరి తీయాలి

విశాలాంధ్ర-రాజోలు: మణిపూర్ రాష్ట్రంలో అత్యంత ఘోరంగా సమాజం సిగ్గుపడే విధంగా ముగ్గురు మహిళలను వివస్త్రలను చేసి నగ్నంగా ఊరేగించి, వాళ్లపై అత్యాచారం చేసి హత్య చేయటం అత్యంత హేయమైన చర్యను నిరసిస్తూ మలికిపురంలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మానవ హారం నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. జాతుల మధ్య తగువుగా సృష్టిస్తున్నారని వాస్తవానికి మత దురహంకారంతో ఈ ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. మహిళలు, ఆదివాసీలపై నిత్యకృత్యంగా మారిన హింసను అరికట్టకపోతే భవిష్యత్లో మోడీని గద్దె దించేవరకు పోరాడతామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకులు దేవ రాజేంద్రప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు తాడి రవీంద్ర, వివిధ విద్యార్థి సంఘాల నాయకులు రాపాక మహేష్, పోలిశెట్టి గణేష్, తాడి సహదేవ్, రావి సుధాకర్, నక్క సంజయ్ పాల్గొన్నారు.

పే స్కేలు అమలుచేయాలి

విశాలాంధ్ర-రావులపాలెం: విఆర్ఎల పే స్కేల్ అమలు చేయాలని గ్రామ సేవకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాలుగో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినులుగా పనిచేస్తున్న వారందరిని విఆర్ఎలుగా నియమించాలని, అర్హులకు విఆర్, అటెండర్, వాచ్మెన్ ప్రమోషన్స్ ఇవ్వాలని, డిఎ రికవరీ నిలిపి దీపు కూడిన వేతనం అమలు చేయాలనే ప్రధాన డిమాండ్స్ పరిష్కారం కోసం దశల వారి ఆందోళన చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు దామోదర్ సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి మల్లేశ్వర ప్రసాదు, నీలకంత సత్య, సిపిఐ మండల కార్యదర్శి కర్రి రామిరెడ్డి, ఆలమూరు సిపిఐ నాయకుడు కే రామకృష్ణ, కె శ్యామ తదితరులు పాల్గొన్నారు.

నేటి యువతకు ఆదర్శం

విశాలాంధ్ర-అనపర్తి: అతి చిన్న వయసులోనే ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించి నేటి యువతకు ఆదర్శంగా నిలవడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ఏపి జిల్లా కోర్టుల్లో ఉద్యోగాలు సాధించిన కుతుకులూరుకి చెందిన ద్వారంపూడి దుర్గా వెంకటేశ్వర రెడ్డి, నల్లమిల్లి తేజశ్రీకి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి అభినందనలు తెలిపారు. జడ్పీటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి (పొలమూరు), నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మల్లిడి అమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ సంక్షోభానికి చర్చలతో విశ్వాసం కల్పించాలి

విశాలాంధ్ర-రావులపాలెం: మణిపూర్ సంక్షోభానికి చర్చలు ద్వారా అన్నివర్గాల ప్రజల్లో విశ్వాసం కలించడం ఒక్కటే రాజకీయ పరిష్కార మార్గమని కామ్రేడ్ కె సత్తిబాబు పేర్కొన్నారు. రావులపాలెం స్థానిక ఎఐటియూసి కార్యాలయం. వ్యవసాయ కార్మిక సంఘం ప్రథమ మహాసభలు జరిగింది. వచ్చే నెల 25, 26 తేదీలలో జరిగే రాష్ట్ర మహాసభలపై సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం మణిపూర్ బాధితులకు మద్దతుగా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కామ్రేడ్! సత్తిబాబు మాట్లాడుతూ మణిపూర్ ముఖ్య మంత్రి బీరేంద్ర సింగ్ సమస్యను మెజారిటీ ఓటర్లను సమీకరించుకోవడానికి చూసి నందంన ఇది రాజకీయ రంగు సంతరించుకుంది అన్నారు. ఇప్పటికే 140 పైన ప్రాణాలు కోల్పోయారని 1000 మందికి పైగా గాయపడ్డారని, వేలాది మంది గిరిజన ప్రజలు నిరాశ్రయులు య్యారని పేర్కొన్నారు. మహిళలు పై జరిగిన నీచాతి నీచమైన అకృత్యానికి ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. మణిపూర్ పరిస్థితులు సమీక్షించడానికి వెళ్లిన జాతీయ మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి అని రాజా బృందం పైన అక్రమ కేసులు బనాయించినదాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నాయకులు శ్యామ్, ఎఐయస్ఎఫ్ జిల్లా కన్వీనర్ జి రవి, వ్యవసాయ కార్మిక సంఘం సబ్ కమిటీ కన్వీనర్ కె రామకృష్ణ, ఎఐటియూసి జిల్లా కౌన్సిల్ సభ్యులు కర్రీ రామిరెడ్డి, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి రాము వివిధ ప్రజాసంఘాల కార్యకర్తలు హాజరయ్యారు.

పంతం కొండలరావు ఆదర్శం: భరత్

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం: పంతం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు పంతం కొండలరావుని సమాజంలో ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ మార్గాని భరత్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం ఆనంద రీజెన్సీ పందిరి ఫంక్షన్ హాల్ లో పంతం చారిటబుల్ ట్రస్ట్ 11వ వార్షికోత్సవ సందర్భంగా ఎంపీ మార్గాని భరత్ హాజరయ్యారు. ఎంపీ భరత్ మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో పంతం చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలని ఎంపీ భరత్ అభినందించారు. ట్రస్ట్ తరుపున 11 సంవత్సరాల నుండి 675 మంది పిల్లలను చదివించి ఉన్నత శిఖరాలకు చేర్చిన ఘనత పంతం కొండలరావుకే దక్కుతుందన్నారు. డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు మాట్లాడుతూ సమాజంలో పేదరికంలో ఉన్న విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక విద్యకు దూరమవుతున్న తరుణంలో పంతం కొండలరావు పేద విద్యార్థులను చదివించి నగరంలో పేద విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారన్నారు. వైసిపి సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి మాట్లాడుతూ తన భర్త మాజీ మంత్రి దివగంత నేత జక్కంపూడి రామ్మోహనరావు ని ఆదర్శంగా తీసుకుని నగరంలో కార్పొరేటర్ గా సేవలందించి నగరంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోట సుబ్బారావు చల్లా శంకర్రావు నందేపు శ్రీనివాస్ ,వాసిరెడ్డి రాంబాబు ,ప్రసాదుల హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మహాశక్తి పథకం

విశాలాంధ్ర-నిడదవోలు: టీడీపీ ప్రవేశ పెట్టిన మినీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకం మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదామవుతుందని నిడదవోలు నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా నిడదవోలు మండలం కోరుమామిడిలో మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై ఆదివారం అవగాహన కల్పించారు. నిడదవోలు మండల టీడీపీ అధ్యక్షుడు వెలగన సూర్యారావు, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, ఉండ్రాజవరం మండలం టీడీపీ అధ్య క్షుడు సింహాద్రి రామకృష్ణ, పెరవలి మండలం టీడీపీ అధ్యక్షుడు రామకృష్ణమ్మ (శ్రీను) పాల్గొన్నారు.

అండగా ఉండేందుకు కార్యాలయం

విశాలాంధ్ర-సీతానగరం: ప్రజలకు నిరంతరం అండగా ఉండేందుకు వీలుగా నూతన కార్యాలయంలో ప్రారంభించినట్లు సీపీఐ (ఎమ్ ఎల్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు అన్నారు. మండలంలో సీతానగరం గ్రామంలో రామ నర్సింగ్ హోమ్ ఎదురుగా ఆదివారం సీపీఐ (ఎమ్ఎల్) పార్టీ నూతన కార్యాలయం వీరబాబు చేతులు మీదుగా ప్రారంభించారు. జనసేన పార్టీ నియోజవర్గ సభ్యురాలు బత్తుల వెంకటలక్ష్మి పాల్గొన్నారు. మండల ప్రెసిడెంట్ పలివెల జ్యోతి, నియోజవర్గం ప్రెసిడెంట్ సిద్ది నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు నందమూరి చిట్టి స్వామి, వడ్లమూరి సీతారామరాజు, మద్దాల యేసు పాదం, వెంకటేశ్వర రావు, ప్రశాంత్, సి పి ఐ ఎమ్ ఎల్, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఇన్‌చార్జిగా వెంకటరమణ

విశాలాంధ్ర-సీతానగరం: రాజానగరం నియోజకవర్గం టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బొడ్డు వెంకటరమణ చౌదరిని నియమించారు. కొన్ని నెలలు క్రితం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ తన ఇంచార్జి పదవికి రాజీనామా చేశారు. దీనితో రాష్ట్రంలోనే ఒక ప్రత్యేక స్థానం కలిగిన రాజానగరం నియోజకవర్గం ఇంఛార్జి లేక టీడీపీ నాయకులు, కార్యకర్తలలో అనిశ్చితి నెలకొంది. దీంతో నియోజకవర్గం నుండి కొంతమంది నాయకులు, కార్యకర్తలు టీడీపీ అధినేత చంద్రబాబును కలిని ఇన్‌చార్జిని నియమించాలని కోరారు. రాజకీయ అనుభవం కలిగిన బొడ్డు వెంకటరమణ చౌదరిని ఇంచార్జిగా నియమిస్తూ టీడీపీ కార్యాలయం నుండి ఆదేశాలు జారీ చేశారు.

విద్యా రంగంలో చైతన్యతో విప్లవాత్మక మార్పు

విశాలాంధ్ర-కాకినాడ: విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన ఘనత చైతన్య విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ బి సత్యనారాయణదే అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించడంలో చైతన్య విద్యాసంస్థలు ముందున్నాయని అటువంటి సంస్థలను స్థాపించిన సత్యనారాయణ చిరస్మరణీయుడని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. కాకినాడ లక్ష్మీనారాయణనగర్‌లో గల చైతన్య జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం చైతన్య సంస్థల చైర్మన్ సత్యనారాయణ సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, జనసేన రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ పంతం నానాజీ, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ నల్లమిల్లి దీపక్ రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ వైడి రామారావు, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సభ్యులు మతుకుమిల్లి విజయ్, సురేష్, కాకినాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మంగా వెంకట శివరామకృష్ణ, ఎస్ఎఫ్ఐ నాయకులు, ఏబీవీపీ నాయకులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

పిఠాపురం రూరల్ ఎస్ఐ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-పిఠాపురం: పిఠాపురం రూరల్ సబ్ ఇన్స్పెక్టర్‌గా గుణశేఖర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబును కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ శాంతిభద్రతలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని అందుకు ప్రజల సహకరించాలని కోరారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అభివృద్ధి కన్నా అవినీతి ఎక్కువ

విశాలాంధ్ర-సామర్లకోట: పెద్దాపురం నియోజకవర్గంలో రూ.వెయ్యి కోట్లు అభివృద్ధి జరిగిందన్న ఎమ్మెల్యే చిన రాజప్ప హాయంలో అభివృద్ధి కన్నా అవినీతి ఎక్కువ జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. ఆదివారం దొరబాబు క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప శనివారం చేసిన ఆరోపణలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందాం అంటూ లై డిటెక్టర్ పరీక్షలకు సైతం సిద్ధమైతే 31వ తేదీ సోమవారం పెద్దాపురం మున్సిపల్ సెంటర్ వద్ద నేను ఉంటాను మీరు రావాలని చినరాజప్పకు దొరబాబు సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన అమానవీయం

విశాలాంధ్ర-అన్నవరం: మణిపూర్ రాష్ట్రంలో మైనార్టీలైన కూకి ప్రజలపై, క్రైస్తవులు, చర్చిలు, మహిళలపై జరుగుతున్న అమానవీయా ఘటనలకు నిరసనగా దళిత, ముస్లిం, క్రైస్తవుల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత నాయకులు, ముస్లిం నాయకులు, అల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ సభ్యులు కలిసి మణిపూర్ బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. వారు మాట్లాడుతూ, దేశంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పుడు మాత్రమే మత కల్లోలాలు సృష్టించి మహిళలపై ఘోరాలు జరగడం యావత్తు భారతదేశన్ని పాలిస్తున్న బీజేపీ ప్రధాని మోడీ, అమితాషాలు సిగ్గు పడి రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. దళిత నాయకులు సరమర్ల మధుబాబు, రాజాల చిట్టిబాబు, గ్రామ సర్పంచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, పలివెల సతీష్, రాయి శ్రీనివాస్, ఇండగబిల్లి నూకరాజు, క్రైస్తవ సంఘ పాస్టర్స్ బుంగా ఏసుదాసు, యస్. సుందర్సింగ్, జాషువా ఫిన్నీ, కృపరావు, పాస్టర్ సులేఖ, కృష్ణ వేణి, ముస్లిం నాయకులు, అబ్దుల్ సత్తార్, మల్లవరపు ప్రసాద్, రాజాల నాగేశ్వరావు, పెద్ద ఎత్తున సంఘ సభ్యులు పాల్గొన్నారు.

అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కిర్లంపూడి: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందివ్వడమే జగనన్న సురక్ష లక్ష్యమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో ఎంపీడీవో బడే రాజేశ్వరరావు అధ్యక్షతన ఆదివారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ జ్యోతుల సీతా రామలక్ష్మి, ఎంపిటిసి అడబాల వెంకటలక్ష్మి శ్రీను, వైసిపి నాయకులు సూతి శ్రీను, జ్యోతుల పద్మనాభం, ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీపీ తోట రవి, జనపరెడ్డి బాబు, జ్యోతుల బాబ్జి, మంచికంటి ఐరాజు, వడ్డి శ్రీనివాసరావు, ములిరెడ్డి వీర రాఘవులు, గ్రామ కార్యదర్శి సిహెచ్ రాంబాబు, వీఆర్వో రాముడు, పలువురు వైసిపి నాయకులు మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో పాదయాత్ర

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలం త్యాజంపూడి యాదవోలు అధ్వాన స్థితిలో ఉన్న రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో త్యాజంపూడి నుండి యాదవోలు వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను త్యాజంపూడిలో గోపాలపురం నియోజకవర్గం జనసేన పార్టీ అధినేత డి సువర్ణ రాజు ఘంటసాల వెంకటలక్ష్మి జండా ఊపి పాదయాత్రని ప్రారంభించారు. జనసేన పార్టీ సీనియర్ నేతలు బొలిశెట్టి శ్రీనివాస్ వి రామచంద్రరావు రెడ్డి అప్పలనాయుడు కారణ విశాలాక్షి కాట్నం గణేష్ కాళ్ళ వెంకటరత్నం అచ్యుత సత్యనారాయణ సిహెచ్ అనిశెట్టి గంగరాజు పోసిన గణపతి పెళ్ళి కాంతారావు నాయుడు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

'మాదిగ పోరాట సమితి' ఏపీ ఇన్‌చార్జిగా బొమ్మి

విశాలాంధ్ర-ముమ్మిడివరం: మాదిగ రాజకీయ పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు ఆకుమర్తి చిన్న ఆదేశాలు మేరకు ఆంధ్రప్రదేశ్ మాదిగ రాజకీయ పోరాట సమితి యువసేన ఇంచార్జిగా ముమ్మిడివరం మండలం కోమనపల్లి గ్రామానికి చెందిన బొమ్మి సురేష్ మాదిగను నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంచార్జ్ కంబాలప్రదీప్ నియామక ఉత్వరులు జారీ చేశారు. ఈ పదవి రావడానికి కారణమైన మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుమర్తి చిన్న మరియు రాష్ట్ర ఇంచార్జ్ కంబాల ప్రదీప్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

గ్యాస్ స్టవ్ పేలి సొసైటీ సీఈవో మృతి

విశాలాంధ్ర-కరప: కరప సహకార పరపతి సంఘంలో కార్యదర్శిగా పనిచేస్తున్న చోడపునీడి మంగతాయారు వయసు 34 సంవత్సరాలు ఇంటిలో వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అవడంతో మంగతాయారు కాలిన గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. దీంతో మంగతాయారు కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

జనసేనలోకి చేరికలు

విశాలాంధ్ర-కాకినాడ: కాకినాడ గొడరిగుంటలో జనసేన పార్టీ పిఎసి సభ్యులు, కాకినాడ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ, పిఎసి సభ్యులు కాకినాడ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్, కాకినాడ సిటీ అధ్యక్షులు తోట సుదీర్ సమక్షంలో రూరల్ జనసేన నాయకులు శాండీ ఆధ్వర్యంలో ఏటిమోగ ప్రాంతానికి చెందిన మల్లాడి రాము నాయకత్వంలో వైసీపీ, టీడీపీకి చెందిన సుమారు 70 మంది యువత జనసేన పార్టీలో చేరారు. వీరందరికి పార్టీ కండువాలు వేసి సాధారంగా ఆహ్వానించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నాయకత్వం, సిద్ధాంతాలు నచ్చి, సమస్యలపై స్పందించే విధానాలకి ఆకర్షితులై యువత పెద్దఎత్తున జనసేన పార్టీలో చేరుతున్నారని పంతం నానాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూము బన్ను, విజయగోపాల్, రవిరాజ, శివతేజ, గణేష్ నాయుడు, నానీబాబు, మున్నా, సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. మల్లాడి రాంబాబు, మల్లాడి శ్రీను, అరదడి మహేష్, ఒలేటి నూకరాజు, దుర్గా ప్రసాద్, భాస్కరరాజుజి, పట్టా దనశేఖర్, అంకడి మోసే, పాలేపు మాణిక్యాలు, సంగడి మహేష్, మైలు కళ్యాణ్, మల్లాడి శివ శంకర్, బొమ్మిడి హరికృష్ణ, కొప్పడి అభిషేక్, పెనుపోటు దుర్గారావు తదితరులు చేరారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర-ఆలమూరు: వైసీపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్ర మైన ఆలమూరులో ఏర్పాటు చేసిన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్ల పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రావాడ సత్తిబాబు, వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గా భవాని, ఎంపీటీసి ఉన్నమట్ల విజయ కుమారి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఆలమూరులోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల

విశాలాంధ్ర-ఆలమూరు: అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎక్కడికి తరలిపోదని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం ఆలమూరులో జరిగిన గడపగడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు స్వగృహం నందు ప్రత్యేక మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అమలాపురం తరలించే ప్రసక్తే లేదని మీడియాకు వెల్లడించారు. సంక్షేమ, అభివృద్ధి నిరోధకులైన ప్రతిపక్షాలు ఆరోపణలు, దుష్ప్రచారం నమ్మవద్దన్నారు. వైసీపీ మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ రావాడ సత్తిబాబు, ద్వారంపూడి నాగేంద్ర సత్యనారాయణ రెడ్డి(దొరబాబు), వైస్ ఎంపీపీ వాసంశెట్టి దుర్గా భవాని, ఎంపీటీసి ఉన్నమట్ల విజయ కుమారి, మీడియా కోఆర్డినేటర్ చల్లా నానాజీ, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దస్తావేజు పడిపోయినది

ది:11-10-2021 సంవత్సరం తేదీన నేను కొనుగోలు చేసిన ప్రత్తిపాడు మండలం యరకం పాలెం గ్రామంలో సర్వే నెంబర్81లో య 4.76 సెంట్లుకి సంబంధించిన లింకు దస్తావేజు నెం : 307/1988 పోశింశెట్టి సత్యనారా యణ గారి పేరున రిజిస్టర్ అయిన ఒరిజినల్ దస్తావేజు ది 10-7-2023 న కిర్లంపూడి మండలం ముక్కొల్లు గ్రామం నుండి మండల కేంద్రమైన కిర్లంపూడి నేను సంచిలో పెట్టుకుని వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌కు తెలియ పరచవలసినదిగా కోరుచున్నాను.

ఐస్వా మమత D/o. వీర వెంకట నాగేంద్ర
ముక్కొల్లు, కిర్లంపూడి మండలం
సెల్ నెం : 94417 44166

IN THE COURT OF HON'BLE I ADDL. SENIOR CIVIL JUDGE : KAKINADA
I.P.NO:26 /2023

Between:
GOLLAPUDI VEERABHADRA MANGES WARA RAO, S/o. Venkatarao, Aged 52 years, D.No.25-4-13, Kommireddy Vari Street, TTD Kalyana Mandapam. **- PETITIONER**

AND

1. P.Satyanarayana(satish), D.No.50-4-3, Opp Sama school, Gudimettavaari street, Jagahayak puram, Kakinada-2
2. Kondiepudi veerandra Kumar, D.no.66-1-33/1, C/o veerandra jent house Opp church, S.Achuthapuram, Kakinada.
3. P.N.S.S.Prakash Rao, D.no.1-36-2, Sri suryanilyam, Near Saitejasweet Street, Kovvada, Kakinada
4. Vasudeva Prasad, C/o Sri Sai Krishna hospital, Near Sai Baba temple, Neeli Appana centre, Kakinada
5. Ramababu, C/o Satyagouri theatre, Cinema road, Kakinada
6. M.VeerabhadraRao, S/o M.Ramarao, Vani fancy, Main road, Tuni
7. Srivasarao, C/o pencorner, Near Ratna palace, main road, Rajahmandry
8. Kancharala Satyanadhan, S/o Venkata Rao, D.No.25.4.49, Near City medical Agencies, konriReddy vari Street, Kakinada
9. K Venkata Rao, D.no.25-4-49, Near City medical agencies, KonnReddy vari Street kakinada
10. Inti Ramamohan Rao, C/o vijaya Baker & pastry shop, Saritha complex Pennaju peta, Kakinada
11. Kancherla venkata rama Krishna Mallikarjuna Rao, S/o S Gupta (Krishna) Malli, Karjuna Rao, Plot no. Vahari & murari Appartments, Near venugopal swamy temple Kakinada
12. palukuri Danaraj Gupta, S/o Venkata Rao, Near Akshya Patra foundation, Madhu Nagar, Vakalapudi, Kakinada.
13. Gollapudi Srinivasa Rao, S/o Venkata Rao, D.no.68-8-16/3, Near Ideal college, Ashok Nagar, Kakinada-3
14. Gollapudi Prasad, S/o VenkataRao, Dr .no..25.4.49/A, KomriReddy vari Street, Kakinada-1
15. Nullu Seshagiri Rao, Near Kokila Restaurant, Upstairs SB & ATM, Jaganadha puram, Kakinada-3
16. Kancharla venkata laxman Anji babu, S/o Subrahmanya Guptha, Post office Street, Srirama nagar, Kakinada
17. V.Naga venu, S/o Prasada rao, C/o SMV Traders, D no 1-12-67/10, Flat no_1 2nd floor Venkateswara nivas, Konda yyapalem, bhanugudi, Subhadra Arcade, Kakinada. **- RESPONDENTS**

పై తెలిపిన శ్రీ కోర్టులో పై నెంబరు గల IP పిటీషన్ దాఖలు చేసిన పిటీషనర్ తనను ఇన్సాల్వెన్సీ అక్ట్ సెక్షన్ 10 ప్రకారం ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని పిటీషన్ దాఖలు చేసినందున పై నంబర్లు చూపబడిన రెస్పాండెంట్లు దినం 22-8-23 తేదీన ఉదయం 10:30 ని॥లకు కోర్టువారి ముందు స్వయంగా గాని మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీ అభ్యంతరములు తెలుపుకోవచ్చును లేని యెడల శ్రీ కోర్టు వారు రికార్డు ప్రకారం తదుపరి ఉత్తర్వులు ఇవ్వగలరు శ్రీ కోర్టు వారి ఆర్డర్ ప్రకారం ఈ ప్రకటన జారీ చేయడమైనది

Ch. Siva kesava Rao
S/o. Gavarraju garu,
C/o Kesava milks , D/no 29/1/9,
cinema road , kakinada 533001
Cell no: 8985069028

జక్కంపూడి ఓటమికి కృషి

విశాలాంధ్ర-రాజానగరం: వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఓటమికి తామంతా కృషి చేస్తామని పలువురు వైసీపీ మండలం రెబెల్ నాయకులు అన్నారు. మండలంలోని పుణ్యక్షేత్రం గ్రామంలో సీనియర్ నాయకులు పేపకాయల విష్ణుమూర్తి నివాసంలో మండలంలోని సీనియర్ వైసీపీ రెబల్ నాయకులు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. దీనిలో భాగంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జక్కంపూడి రాజాను చిత్తు చిత్తుగా ఓడించి డిపాజిట్లు గల్లంతు అయ్యే విధంగా మనం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జక్కంపూడి కుటుంబం చేసిన మోసాలను ప్రజలు అందరికీ వివరిస్తామన్నారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రెబల్ నాయకులు దేశల శ్రీను, పెంటగట్ల రాజబాబు, పేపకాయల విష్ణు మూర్తి, పల్లకడియం కృష్ణ, మునేశ్వరరావు, పెమ్మనబోయిన చంద్ర శ్రీను, రాజానగరం మండలం వివిధ గ్రామాల నుండి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రెబల్ నాయకులు పాల్గొన్నారు.

రక్షకభట నిలయానికి సొంత భవనం కరువు

విశాలాంధ్ర-పెనుమంత్ర: ప్రజలకు రక్షణ కల్పించవలసిన రక్షక భటులకు విధులు నిర్వహిస్తూ బిక్కుబిక్కుమంటూ కాలక్షేపం చేస్తున్నారు. ఏ నిమిషానికి ఏమి జరుగునో తెలియని పరిస్థితి నెలకొంది. కనీస సదుపాయాలు లేక అష్ట కష్టాలు పడుతున్నారు. పెనుమంత్ర మండలంలో పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం కేవలం కాగితాలకే పరిమితమైపోయింది. ప్రారంభం నుంచే అద్దె భవనంలో నడచిన పోలీస్ స్టేషన్ సుమారుగా 10 ఏళ్ల క్రిందట విద్య శాఖకు చెందిన కాళీ భవనంలోనికి మార్చారు. ఆనాటి నుండి పోలీస్ స్టేషన్ అందులోనే నేటి వరకు కొనసాగుతుంది. నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి వివిధ ప్రాంతాల్లోని స్థలాలను ప్రతిపాదించిన అడుగు కూడా ముందుకు పడలేదు. వర్షం కురిసిందంటే చాలు సిబ్బందిలో వణు కే.. స్లాబ్ నుంచి నీరు కారణంతో రికార్డులు తడిసిపోతాయేమోనని సిబ్బంది భయపడుతున్నారు. రాత్రులయితే సెంట్రీ బిక్కుబిక్కు అంటూ గడపాల్సిందే... స్టేషన్ సిబ్బంది వరండాలోనే విధులు నిర్వహిస్తున్నారు. లోపల హాలు ఒక గది ఉన్నాయి ఇందులో రికార్డు రూమ్ గా గదిని వినియోగిస్తున్నారు. హాల్లో సగం కంప్యూటర్, మరికొంత భాగం ఎస్ఐ రూమ్ గా కేటాయించుకున్నారు. నిందితులను అరెస్టు చేశాక కోర్టుకు హాజరు పరచాల్సి ఉంది. ఈ క్రమంలో కొన్ని గంటలు వారిని అదుపులో ఉంచుకుని లాకప్ లో పెట్టాలి. కానిస్టేషన్లో లాకప్ గది లేదు. కొన్ని సందర్భాల్లో రాస్తారోకోలు, ఆందోళనలు, ఘర్షణలు జరిగినప్పుడు ఎక్కువ మందిని అదుపులోనికి తీసుకుని స్టేషన్లో పెట్టవలసి ఉంది. అలాంటి సమయంలో సరిపడా స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిందితుల్లో మహిళలు ఉంటే వారిని కోర్టులో హాజరు పరిచే వరకు మహిళా సిబ్బంది రక్షణగా ఉండాలి, వారికి ప్రత్యేక గది వంటివి లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నాయి. కేసులకు సంబంధించి దస్త్రాలను గోపియంగా దాచవలసి అవసరం ఉంది. వాటిని భద్రపరిచేందుకు సిబ్బందికి చుక్కలు కనిపిస్తున్నాయి.

ఆ భవనం పైనే ఆశలు..!

ప్రస్తుతం స్టేషన్ నిర్వహిస్తున్న భవనం పూర్తిగా పాడయింది. గోడలు పీటలు తీసి ప్రమాదంగా మారాయి. స్లాబు సైతం దెబ్బతింది. ఈ పరిస్థితుల్లో అక్కడ విధులు నిర్వహణ కత్తి మీద స్వాముల మారింది. దీంతో ప్రత్యామ్నాయ భవనం కోసం పోలీసులు అన్వేషణ చేస్తున్నారు. మండల పరిషత్ సమావేశాలు నిర్వహణకు నిర్మించిన భవనం అనువుగా ఉందని గుర్తించారు. భవనంలోనికి పోలీస్ స్టేషన్ మార్చవచ్చునని భావిస్తున్నారు. ప్రజలకు నిరంతరం రక్షణ కల్పించే పోలీస్ శాఖ వారికి నూతన భవనం సమకూర్చే విధంగా ప్రజా ప్రతినిధులు, పోలీస్ అధికారులు సొరవ తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

మూలమలుపు... మృత్యు పిలుపు

విశాలాంధ్ర-పోడూరు: మండలంలోని వేడంగి వద్ద నరసాపురం నిడదవోలు ప్రధాన కాలువపై నిర్మించిన కొత్త వంతెన వేడంగి గ్రామ ప్రజలకే కాకుండా పరిసర గ్రామాల ప్రజలందరికీ ఈ వంతెన దగ్గర దారిగా వివిధ ప్రాంతాలకు వెళ్ళటానికి ఎంతగానో ఉపయోగపడు తున్నది. మోటార్ బైక్‌లతో పాటు స్కూల్ బస్సులు, కొబ్బరికాయల లారీలు, ట్రాక్టర్లు, కార్లు వంటి ఎన్నో వాహనాలు వివిధ గ్రామాలకు ఈ వంతెన మీదుగా నిత్యం వెళుతుంటాయి. వేడంగి పాలెం మట్టపర్రు, పెనుమదం తదితర గ్రామాల ప్రజలు నిత్యం ఈ వంతెన మీదుగా ప్రయాణిస్తుంటారు. ఈ వంతెన అప్రోచ్ రోడ్డు మార్టేరు -పాలకొల్లు అర్ అండ్ బి రోడ్డు కు కలుస్తుంది. ఇక్కడ వంతెన అప్రోచ్ రోడ్డు ఉన్నట్లు హెచ్చరిక బోర్డు గాని ఎటువంటి గుర్తులు లేకపోవడంతో పాలకొల్లు మార్టేరు రోడ్డు పై వెళ్లే లారీలు బస్సులు వాహనాలు వేగంగా వెళుతుంటాయి. వంతెన దిగి రోడ్డు ఎక్కవలసిన వాహనదారులు ఆగి వేచి చూసి రోడ్డు దాటవలసి వస్తున్నది. వంతెన దిగి రోడ్డుకు చేరే క్రమంలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎటువంటి పెద్ద ప్రమాదాలు చోటు చేసుకోక ముందే హెచ్చరిక బోర్డులను, తగిన గుర్తులను ఏర్పాటు చేయ్యాలని స్థానికులు కోరుతున్నారు.

మణిపూర్ దోషులకు శిక్షించాలి

విశాలాంధ్ర-కాళ్ళ: రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ మణిపూర్ లో సభ్య సమాజం సిగ్గుపడేలా, యావత్ భారతదేశం తలదించుకునేలా మహిళలపై చేసిన ఘోరమైన, హేయమైన చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని దళిత సంఘాలు డిమాండ్ చేశాయి. సీసలి గ్రామంలో ఆదివారం ఎస్ సి,ఎస్ టి,బిసి, మైనారిటీ బహుజన సమాఖ్య సమావేశం అధ్యక్షులు సోద దాసి గంగయ్య అధ్యక్షతన జరిగింది. వారు మాట్లాడుతూ సేవ కార్యక్రమంలో కాదు జాతి గౌరవాన్ని కోసం పనిచెయ్యాలన్నారు. పెత్తం దార్లు, కుల నిర్మూలన కోసం పోరాటం, రాజకీయ చైతన్యం రావాలన్నారు. మత చాందస వాదుల వికృత శ్రేష్ఠలు నానాటికి పెచ్చరిల్లి పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తంచేశారు. ఒక సైనికుడు తన భార్య ను రక్షించుకోలేని స్థితికి దేశం దిగజారిపోయిందని దీనికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ సివిల్ కోడ్‌ను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్త్రీని పూజించే ఈ దేశంలో ఇలా జరగడం చాలా బాధాకరమని దీనికి వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో దేశమంతా పోరాటం చేస్తామని హెచ్చరించారు. మైతి శ్రీనివాస్, మత్తే రాజ్ కుమార్ ,డి.వి.కె.ప్రకేశ్, రాము, జాకబ్, సందీప్, కోన రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్-కం-రైల్ వంతెనపై రవాణా నిలిపివేత

విశాలాంధ్ర బ్యూరో-రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం కొవ్వూరు ను అనుసంధానం చేస్తూ అందుబాటులో ఉన్న రోడ్ కం రైల్ వంతెన పై ఆదివారం నుంచి లారీలు, బస్సుల ట్రాఫిక్ ను నిలిపి వేసినట్లు జిల్లా కలెక్టర్ డా కె మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రోడ్ కం రైల్వే బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయిన తరువాత 1974 నుంచి వాహనాల రాకపోకలు సాగించడానికి అనుమతించడం జరిగిందన్నారు. ఆ సమయంలో ఈ బ్రిడ్జి జీవిత కాలం 65 ఏళ్లుగా నిర్ణయించడం జరిగింది. ఈ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చి 49 సంవత్సరాలు పూర్తి అవుతున్నది. రోజురోజుకు విపరీతమైన ట్రాఫిక్ పెరుగుతున్న వర్తమాన సంఘటనలు నేపథ్యంలో, ఈ వంతెనపై భారీ లోడుతో కూడిన వాహనాలు నడపడం వల్ల, డెక్ జాయింట్‌లపై ఉన్న ప్రాంతాల్లో దెబ్బతింటున్న దృష్ట్యా , ట్రాఫిక్ రద్దీ మరియు వంతెన యొక్క భద్రత దృష్ట్యా ఆర్ అండ్ బి అధికారులు చేసిన సూచనలు మేరకు లారీ లు, బస్సులు లకు ఈ వంతెన మార్గం ద్వారా తిరగటాన్ని నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ వంతెన మనుగడ, మరిన్ని సంవత్సరాల పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధానంలో భాగంగా టూ వీలర్స్, మూడు చక్రాల వాహనాలు, కార్లు తిరిగేందుకు ట్రాఫిక్ నిబంధనలు అమలు చేయడం జరుగుతుందని మాధవీలత పేర్కొన్నారు. ఈ వంతెన మీదుగా 10.2 టన్నుల బరువు మించి ఉన్న వాహనాలు తిరిగితే వంతెన దెబ్బ తినే అవకాశం ఉందని 2007,2011 లో నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ దృష్ట్యా ప్రజలు సహకరించాలని కోరారు. అనుమతించిన వాహనాలు వంతెన మీద తిరిగేలా మధ్యలో పోల్స్ ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. తుర్పు గోదావరి జిల్లా కి చెందిన సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, , జిల్లా రవాణా అధికారి, జిల్లా ప్రజా రవాణా అధికారి (ఆర్టీసీ) వారికి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. కొవ్వూరు - రాజమహేంద్రవరం మీదుగా ప్రయాణం చేసే భారీ వాహన దారులు , బస్సులు జాతీయ రహదారి మీద ఉన్న నాలుగు లైనుల వంతెన గామన్ బ్రిడ్జి (4వ వంతెన) మీదుగా రాకపోకలు సాగించవలసి ఉంటుందని కలెక్టర్ తెలియచేశారు.

నిరూపయోగంగా పాఠశాల క్రీడా మైదానం

విశాలాంధ్ర-పెరవలి: చిన్నతనం నుండి విద్యతోపాటు క్రీడాలపై కూడా ఆశక్తి చూపాలని పాఠశాలలో అనేకరకాల క్రీడలపై శిక్షణ అందించడం జరుగుతుంది. మండలంలో గల కానూరు జిల్లాపరిషత్ పాఠశాలకు క్రీడామైదాణం మెండుగాఉంది. ఈక్రీడాప్రాంగణం నిరూపయోగంగా ఉండటం వలన విద్యార్థులు క్రీడలకొరకు ఉపయోగించుకోవడానికి వీలులేకుండాఉంది. గతంలో ఈపాఠశాలనుండి అనేకమంది విద్యార్థులు క్రీడలలఎంతో ముందంజలో ఉన్నసందర్భాలు ఉన్నాయి. జిల్లా రాష్ట స్థాయి క్రీడా పోటీలలో ఇక్కడి విద్యార్థులు పాల్గొన్న సందర్భాలు ఉన్నాయి. అధికారులు పాలకులు ఈవిషయాన్ని గుర్తించి పాఠశాల క్రీడా మైదానాన్ని ఉపయోగకరంగా ఉండేవిదంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

భౌభౌలు...బాబోయ్ భౌభౌలు

విశాలాంధ్ర-రాజానగరం: మండల కేంద్రమైన రాజానగరంలో పశువులు బెడద రోజు రోజుకి పెరిగిపోతున్న పంచాయతీ అధికారులకు మాత్రం చీమకుట్టినట్లు కూడా లేదని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. స్థానిక అగ్రహారం, ఐఓబీ బ్యాంకు కూడలి, ఏడీబి రోడ్డు, తదితర ప్రాంతాల్లో శునకాలు స్వైరవిహారం చేస్తూ అటు చిన్న పిల్లలు ఇటు పెద్దలు పై దాడులు చేస్తున్నాయి. గుంపులు గుంపులుగా సంచరిస్తూ అటుగా వెళ్తున్న వారిని భయానికి గురిచేస్తూనాయి. కుక్క కాటుకు గురైన బాధితులు రాజానగరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి లైన్లు కడుతున్నారు. తమ పీ.హెచ్.సి వచ్చే రోగుల్లో అధిక కేసులు కుక్క కాటుకు గురైన వారే ఎక్కువ వస్తారని సిబ్బంది వాపోయారు. మరోపక్క కోతులు ఇళ్లలోకి చొరబడి నిత్యావసర వస్తువులు పట్టుకుపోవడంతో పాటు భయంకర శబ్దాలు చేస్తూ అందర్నీ హడలేతిస్తున్నయి. వాటిలో అవే దెబ్బలడుకుంటు గ్రామాన్ని కిష్కిందకాండగా మారుస్తున్నాయి. వాటిని బెదిరించేందుకు వెళ్లే వారిపై తిరగబడుతున్నాయి. అదేవిధంగా పశువులు రోడ్లు పై సంచరిస్తూ ప్రమాదాలకు కారణంగా నిలుస్తున్నాయి. అలాగే రాజానగరం బస్టాండ్లో, సంత మార్కెట్ రోజుల్లో ప్రయాణికులను, కొనుగోలుదారుల సామగ్రి, వస్తువులు నాశనం చేస్తూ ఇబ్బందులు గురిచేస్తున్నాయి. మరో పక్క పందులుసంచారం కూడా అధికంగానే ఉంది. ఓ పక్క విషజ్వరాలు, అంటు వ్యాధులు సోకుతున్న నేపథ్యంలో పశువులు సంచారం పై అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలని ,కోతుల్ని, కుక్కలను కూడా నిర్మోలించాలని పలువురు గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

సింహగర్జన సభకు భారీగా జనం

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి గొంప శివకుమార్ యాదవ్ సారథ్యంలో గుంటూరులో నిర్వహించిన ప్రజా సింహ గర్జన సభకు జనం భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఆ సభలో పారిశ్రామిక వేత్త బోడె రామచంద్రయ్య యాదవ్ ఒక రాజకీయ పార్టీని ప్రకటించారు. ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ బోడె రామచంద్రయ్య యాదవ్ సారథ్యంలో స్థాపించిన ఈ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతుం దన్నారు. ఆయన్ను ముఖ్యమంత్రి చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. నైదాన రఘు, సారిపల్లి రమేష్, కుసరాజు, ఇసరపు సురేష్, కుండల శ్రీను, ఉరుకుట్టి శివ దుర్గ, తదితరులు భారీ ఎత్తున సభకు తరలి వెళ్లారు.

ప్రమాద బాధితుడికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-తాళ్లపూడి: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం లో కాళ్ళు విరిగి రాజమండ్రిలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తాళ్లపూడి గ్రామస్థుడు షేక్ సలీం వైద్య ఖర్చుల నిమిత్తం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 5 వేల రూపాయల ఆర్థికసాయం అంద జేసినట్లు తాళ్లపూడి మండల శాఖ మానవత అధ్యక్షులు సాయన సుబ్బారావు తెలిపారు. కష్టాలు, బాధలు ఉన్నచోట మానవత ఉంటుందని, వీరిని ఆదుకోవడంలో సంస్థ ముందుంటుందని తెలిపారు.

తహసీల్దారు సమక్షంలో నాయకుల దుర్భాషలు

విశాలాంధ్ర-ఉప్పలగుప్తం: ఉప్పలగుప్తం మండలం కూనవరం సచివాలయం వద్ద ఎన్నికల అధికారి ఆదేశాల ప్రకారం జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటికి బిఎల్‌వోలు సర్వేలో భాగంగా బూత్ ఏజెంట్ మరియు బూత్ ఆఫీసర్ కూనవరం సచివాలయంలో 215 స్థానిక విఆర్ఓ శ్రీనివాస్ బిఎల్ఓ ఉండగా మరియు బూత్ ఏజెంట్‌కు సమాచారం ఇవ్వకుండా బిఎల్ఓ వాలంటరీ సర్వేకు చేస్తుండగా అటుగా వెళుతున్న మాజీ సర్పంచ్ పండు వెంకటేశ్వరరావు చూసి బూత్ ఏజెంట్ లేకుండా ఎలా సర్వేలు చేస్తున్నారని బిఎల్ఓ శ్రీనివాస్‌ను అడగగా దురుసుగా మర్చిపోయానని తెలపడంతో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆనందరావుకి విషయం తెలుపగా తెలుగుదేశం నాయకులు మాజీ ఎమ్మెల్యే ఆనందరావు ఎమ్మార్వోని కలిసి ఫిర్యాదు చేయడమైనదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కూనవరం సచివాలయం నందు విచారణ కొరకు తాసిల్దార్ జె వెంకటేశ్వరి ఫిర్యాదు దారుడు పండు వెంకటేశ్వరావుని వీఆర్వోని వాలంటరీని ముగ్గురు దగ్గర స్టేట్మెంట్ తీసుకొనె క్రమంలో సచివాలయం సిబ్బంది సమక్షంలో వైయస్సార్ అధికార పార్టీ ఎంపీటీసీ భర్త కాట్రు కృష్ణ గ్రామ కమిటీ ప్రెసిడెంట్ ఆకు చిన్ని కలిసి స్టేట్మెంట్ తీసుకునే సమయంలో ఎమ్మార్వో సమక్షంలో స్త్రీ అని కూడా చూడకుండా అధికార పార్టీ నాయకులు నానా దుర్భసలాడి మీరు వచ్చారు కదా ఎంక్వయిరీ ఆఫీసర్ని ఏం రాసుకుంటారు రాసుకోండి మేము చూసుకుంటాం అధికార పార్టీలో ఉన్నాం నాన్న దుర్భషలాడంతొ స్థానిక సర్పంచ్ భర్త వాకపల్లి సత్యనారాయణ కలగజేసుకొని ఇక్కడ జరిగేది వేరు మీరు మాట్లాడేది వేరని ఏం చేసుకుంటారో చేసుకోండని కేకలు వేసుకోవడంతో విచారణ పూర్తయిందిని తెలిపారు. కోసమెరుపు విఆర్ఓ శ్రీనివాస్ సస్పెండ్ అవడానికి వీరే కారణం అని చర్చించుకోవడం అధికార పార్టీలో ఉండి ఇలాగా నానా దుర్భషలాడితే మామూలు జనాల పరిస్థితి ఏంటి అని మాకు న్యాయం ఎక్కడ జరుగుతుందని చర్చించుకోవడం కోస మెరుపు.

కాకినాడలో ముజిగల్ మ్యూజిక్ అకాడమీ

విశాలాంధ్ర-కాకినాడ: భారతదేశపు అతిపెద్ద మ్యూజిక్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్, ముజిగల్ తమ 7వ అత్యాధునిక సంగీత అకాడమీని కాకినాడ (ఆంధ్రప్రదేశ్)లో ప్రారంభించింది. ఈ కేంద్రాన్ని కాకినాడ పార్లమెంట్ సభ్యులు వంగ గీత, కాకినాడ స్మార్ట్ సిటీ ఎంఎల్‌ఏ డి చంద్రశేఖర్ రెడ్డి, సరిగమ తెలుగు సీజన్ 13 విజేత, గాయకుడు యశస్వి కొండేపూడిబీ ముజిగల్ ఫౌండర్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఏలూరి ప్రారంభించారు. దాదాపు 1500 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న అకాడమీ సాటిలేని సౌకర్యాలు కలిగి ఉంది. ఇది గాత్రం మరియు వాయిద్యంతో సహా సంగీతం నేర్చుకోవడానికి అత్యంత అనుకూలమైనది. దాదాపు 500 మంది విద్యార్థులకు పలు బ్యాచ్‌లుగా బోధన చేసే సౌకర్యాలు కలిగిన కాకినాడలోని ఈ మ్యూజిక్‌అకాడమీలో పియానో, కీబోర్డ్, గిటార్, డ్రమ్స్, కర్నాటిక్‌వోకల్స్, హిందుస్తానీ వోకల్స్, వెస్టన్ వోకల్స్‌లో బోధన చేస్తారు. ఈ మ్యూజిక్ అకాడమీ ప్రారంభం తరువాత, తొలి నెలరోజులూ నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికీ ఒక నెల పూర్తి ఉచితంగా సంగీత విద్యను అందించనున్నారు.

కోడి వ్యర్థాలు రవాణా చేస్తున్న వాహనం సీజ్

విశాలాంధ్ర-భీమడోలు: కోడి వ్యర్థాలు రవాణా చేస్తున్న వాహనాన్ని సీజ్ చేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ చావా సురేష్ తెలిపారు. నిడమర్రు మండలం తొకలపల్లి గ్రామానికి చెందిన జల్లూరి వెంకటరమణ అనే వ్యక్తి తన టాటా ఇంట్రా మినీ వ్యాన్‌పై డ్రైవర్ అయిన బలే సూర్యనారాయణ అనే వ్యక్తితో కలసి రాజమండ్రి టౌన్, పరిసర ప్రాంతాల్లోనీ వివిధ చికెన్ షాప్‌ల నుంచి సుమారు రెండు టన్నుల కోడి మాంసపు వ్యర్థాలను సేకరించి ఆగడాల లంక కొల్లేరు పరిసర ప్రాంతాల్లో సాగు అవుతున్న చేపల చెరువులకు మేత నిమిత్తం రవాణా చేస్తుండగా భీమడోలు శివారు రైల్వే గేటు సమీపంలో అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి వ్యాన్ ను సీజ్ చేసినట్లు తెలిపారు.

రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ఏలూరు: రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏలూరు వైభవ్ జువెలరీస్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 20 మంది షోరూం సిబ్బంది రక్తదానం చేశారని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి తెలిపారు. వైభవ్ జువెలరీస్ అధినేత గ్రంధి అమరేంద్ర రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ వైభవ్ జువెలరీస్ సిబ్బంది రక్తదానం చేయడానికి ప్రేరేపించి, రక్తదానం చేసేలా ప్రోత్సహించినందుకు గ్రంధి అమరేంద్రకు రెడ్‌క్రాస్ తరపున అభినందనలు తెలియజేశారు. డాక్టర్ ఆర్ఎస్ఆర్కే వరప్రసాదరావు, పిఆర్ఓ కేవి రమణ, వైభవ్ జ్యువెలరీ సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటాం

విశాలాంధ్ర-కలిదిండి: టీడీపీ కార్యకర్తలకు అండగా ఉంటామని పార్టీ మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు అన్నారు. ఆదివారం మండలంలోని పడమటి పాలెం గ్రామంలో టిడిపి పార్టీ కార్యకర్త మాచవరపు. మస్తాన్ మృతి చెందడంతో వారి కుటుంబానికి రూ 10, వేలు ఆర్థిక సహాయం గ్రామస్తులతో కలిసి అందజేశారు. టీడీపీకి మస్తాన్ అనేక సేవలు అందించారన్నారు. ఆయన లేకపోవడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. మస్తాన్ కుటుంబానికి పార్టీ భరోసాగా ఆర్థిక సహాయం అందజేశామన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభనేని. శ్రీనివాస చౌదరి, టిడిపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ఉచిత మెగా వైద్య శిబిరంలో 500 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్టు రాజవరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య పేర్కొన్నారు. రాజవరం గ్రామంలో ఆదివారం బెతెస్త ప్రార్థన మందిరం ఆవరణలో బెతస్తా ట్రస్ట్ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం నిర్మల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వారి సారథ్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు గుండె, కిడ్నీ, గర్భిణీ స్త్రీలకు, బీపీ, షుగర్, చెవి, ముక్కు, గొంతు అన్ని రకాల వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి 500మందికి మందులు పంపిణీ చేయడం జరిగిందని తుక్కయ్య తెలిపారు. వైద్యులు బిందు, గిరిజ, వంకదారి వెంకట సత్య సాగర్, వరప్రసాద్, శ్రీనివాస్, లక్ష్మి, ట్రస్ట్ అధ్యక్షులు కే జకాబ్, విజయ్ దేవరాజు, మాజీ సర్పంచ్ పాముల నాగమునిస్వామి, ఉపసర్పంచ్ అనంతల సుబ్బారావు, తమిర్చి బ్రహ్మయ్య, శ్రీరంగ నిలయం కాశీ విశ్వనాథ్, గిరిబాబు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకకు పర్వతనేని

విశాలాంధ్ర-చాట్రాయి: టీడీపీకి చెందిన కాసగాని చెన్నకేశవ రావు నాగమణి దంపతుల కుమారుడు మిధున్ శ్రీరామ్ అన్నప్రాసన వేడుకకు నూజివీడు నియోజకవర్గ నాయకులు పర్వతనేని గంగాధర్ హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఆదివారం పుట్రేల మారెమ్మ అమ్మ వారి సన్నిధిలో జరిగిన వేడుకలో నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పర్వతనేని గంగాధర్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. గ్రామ టీడీపీ పార్టీ అధ్యక్షులు ఈద శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఇజ్జిగాని వెంకటేశ్వరరావు, ఏలూరు జిల్లా టీడీపీ పార్లమెంట్ అధికార ప్రతినిధి మందపాటి బసవ రెడ్డిమాజీ ఎంపీపీ కందుల కృష్ణ, పుచ్చకాయల సత్యనారాయణరెడ్డి, పుచ్చకాయల సీతారామిరెడ్డి, పలగాని లక్ష్మీనారాయణ, బోంతు సతీష్, ఈదర సర్పంచ్ దొండపాటి ఏసుపాదం, తెలుగు రైతు మాజీ అధ్యక్షులు అక్కినేని చందు, వైసీపీ నాయకులు హాజరయ్యారు.

చినతాడేపల్లిలో ఉచిత హెూమియో వైద్య శిబిరం

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం రూరల్: మానవత దృక్పదంతో నిరుపేదలకు వైద్య సహకారం ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చినతాడేపల్లి గ్రామ సర్పంచ్ పిచ్చుకల రాజారావు అన్నారు. ఆదివారం విశ్వ మానవ సేవా సంస్థ అధ్వర్యంలో బిపి, షుగర్, కీళ్ళ వ్యాధులు, నడుం నొప్పి, గుండె, మానసిక, కిడ్నీ, శ్వాసకోశ తదితర వ్యాధులకు సంబంధించి ఏర్పాటు చేసిన ఉచిత హెూమియో వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. రాజారావు మాట్లాడుతూ ఆర్థిక వ్యయాన్ని వెచ్చించి ప్రజా ఆరోగ్య పరిరక్షణకు గ్రామాల్లో వైద్య సహకారం అందించేందుకు ఏర్పాటు చేసిన శిభిరాలను ప్రజలు వినియోగించుకుని ఆరోగ్య సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. హెూమియో వైద్యం అనుసరించడం ద్వారా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు మారిన వాతావరణ పరిస్థితులు దృష్టిలో ఉంచుకుని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని సూచించారు. నివాస ప్రాంతాల్లో మురుగునీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం హెూమియో వైద్యులు నిమ్మల రామారావు ఆధ్వర్యంలో సుమారు 61 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 1న మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-అనపర్తి: నల్లమిల్లి మూలారెడ్డి కళాపరిషత్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపక సభ్యులు స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆగస్టు 1వ తేదీన మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. ఆదివారం రామవరం లో నల్లమిల్లి విలేకరులతో మాట్లాడుతూ పొలమూరు శ్రీదేవి ఫంక్షన్ హాల్లో జిఎస్ఎల్ మెడికల్ కాలేజ్ (రాజానగరం), ఎన్టీఆర్ ట్రస్ట్ (హైదరాబాద్) ఐఎంఏ అనపర్తి శాఖ, రాజమహేంద్రవరం, అనపర్తి డ్రగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గుండె సంబంధిత నిపుణులు, జనరల్ ఫిజీషియన్స్, ఎముకలు కీలు శస్త్ర చికిత్స నిపుణులు, జనరల్ సర్జరీ విభాగం, కంటి, డెంటల్, గైనకాలజీ, క్యాన్సర్స్ కు సంబంధించిన రక్త పరీక్షలు వంటి వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు, సిబ్బంది పాల్గొంటారని నల్లమిల్లి చెప్పారు. రాజమహేంద్రవరం అనపర్తి మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యులు ప్రెస్క్రైబ్ చేసిన మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. అదేవిధంగా పేషెంట్స్ అందరికీ ఉచిత భోజనం ఏర్పాట్లు చేస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సిరసపల్లి నాగేశ్వరరావు, జిల్లా తెలుగు రైతు కార్యదర్శి నల్లమిల్లి సుబ్బారెడ్డి, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు తేనెల శ్రీను తదితరులు ఉన్నారు.